గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ ఎం.సీతారామ మూర్తి

సివిల్ మిస్ లేనియస్ అప్పీల్ నెం. 346/ 2015

తీర్పు:

అప్పీలు అపరిష్కృతంగా ఉండగా, దావా అనుసూచిత ఆస్తితో ఏ విధమైన నిర్మాణములు చేయుట నుండి మరియు మిగిలిన అనుసూచిత ఆస్తిలో మిగతా భాగంను కూల్చివేయుట నుండి ప్రతివాదులు మరియు వారి వ్యక్తులును నిరోధించుచూ తాత్కాలిక నిషేధ ఉత్తర్వు కొరకు, సివిల్ ప్రొసీజర్ కోడ్, ఆర్డర్ XLI, రూల్ 5, మరియు ఆర్డర్ XXXIX రూల్ 1 మరియు 2 క్రింద దాఖల్ చేసిన ఏ.ఎస్.నెం.1727/2014లో తేది.27-02-2015న 2వ అదనపు జిల్లా జడ్జి, కడప జిల్లా, జారీ చేసిన ఉత్తర్వుపై దాడి చేయుచు, అపజయము పొందిన అప్పీలు దారుడు/పిటిషనరు ప్రస్తుత సివిల్ మిస్లేనియస్ అప్పీలులో దాఖలు చేసెను.

అప్పీలు దారుని తరపు న్యాయవాది యొక్క వాదనలు విన్నాను.

ప్రతివాదుల తరపు ఎవరూ హాజరు కాలేదు.

మెటీరియల్ రికార్డ్ ను పరిశీలించాను.వాస్తవాలు, క్లుప్తంగా, ఈ క్రింది విధంగా ఉన్నాయి:

దీనిలో అప్పీలు దారుడు, సూటు లో వాది, అతడు విభజన కొరకు ప్రతివాదులు/ ప్రతివాదులకు వ్యతిరేకముగా సూటు ను దాఖలు చేసెను. కేసులోని యోగ్యతపై ,ట్రయల్ కోర్టు వారు సూటు ను కొట్టివేసిరి.దానితో వ్యధ చెందిన అప్పీలుదారు క్రింది కోర్టులో అప్పీలు సూటు ను దాఖలు చేసెను.అట్టి అప్పీలు పెండింగ్ లో ఉండగా, ఐ.ఏను ముందు చెప్పిన మనవితో తక్షణ ఐ.ఏ.ను దాఖలు చేసిరి.కౌంటర్ దాఖలు చేయడం అట్టి అప్లికేషన్ ను ప్రతివాదులు సంఖ్య 1,4,7 నుండి 10 వరకు ప్రతిఘటించారు. ట్రయల్ కోర్టు వారు యోగ్యతను బట్టి, అట్టి ఇంటర్ లో కేటరీ అప్లికేషన్ ను కొట్టివేసిరి. మరియు క్రింది కోర్టులో ప్రతివాది నెం.4 ఫస్ట్ అప్పీల్ లో జయము పొందకుండా విఫలమైతే, ఆమె ఆస్తిలో గల తాత్కాలిక

షెడ్యూల్ ను తన సొంత ఖర్చులతో పడగొట్టించిందని లిఖిత పూర్వక హామీ నివ్వాలని నాల్గవ ప్రతివాదిని ఆదేశించెను.

అప్పీలుదారు తరపు న్యాయవాది ఈ విధముగా వాదించెను. అప్పీలుదారు/వాది ఆస్తిలో 1/3 వంతుకు అర్హుడు. అట్టి ఇంటి ఆస్తి యొక్క కేసులో ప్రతివాదులు ఇంతకుముందే ఇంటిలోని కొంత భాగమును పడగొట్టవేసిరనియు, మిగతా పాతకట్టడమును కూడా కూల్చివేయాలని ప్రయత్నించుచున్నారనియు, ఆవిధముగానూ తన నిర్మాణము చేయుటకు అనుకులపరచు కొనుచున్నారని , ఒకవేళ ప్రతివాదులు అలా అక్రమమైన చర్యలను కొనసాగిస్తే, అప్పీలుదారు ఫస్ట్ అప్పీలులో అంతిమ విజయము పొందే సందర్భములో నిజానికి అటువంటి అవకాశము ఉన్నందుననూ, అప్పీలు దారుకు తీరని నష్టము వాటిల్లును. మరియు క్రింది కోర్టువారు వాస్తవములను సరిగా పరిశీలించుటలో విఫలమైనారు. అందుకే తాత్కాలిక ఇన్ జంక్షను మంజూరు చేయకుండా, అట్టి తాత్కాలిక ఇన్ జంక్షను కొరకు జారీ చేసిన అప్లికేషన్ కొట్టివేసి, ప్రతివాది నెంబరు.4ను లిఖిత హామీ పత్రము ఇమ్మని ఆదేశించి, తప్పు చేసిరి.

రికార్డును పరిశీలించి చూచినపుడు, నాల్గవ ప్రతివాది తన వాదనలో ఇప్పుడున్న ఇల్లు 80 సంవత్సరముల పాత ఇల్లు మరియు వర్షాకాలములో ఇల్లు కురియు చున్నదనియూ, ఇట్టి ఇల్లు మనుష్యులకు నివాస యోగ్యము కాదనియు, ఇంటిలోని కొంత భాగము ఇప్పటికే పాడై పోయేననియూ,ఇప్పుడున్న ఇంటి స్థానములోనే తాత్కాలిక షెడ్ ను నిర్మించిరనియూ పేర్కొనెను.

ఈ కేసులోని అసాధారణమైన వాస్తవ విషయముల వలన, ట్రయల్ కోర్టు వారు పిటిషన్ ను కొట్టివేస్తూ, నాల్గవ ప్రతివాది తాత్కాలిక షెడ్యూల్ను నిర్మించవచ్చునని అనుమతి నిచ్చిరి. కానీ,క్రింది కోర్టులో పరిష్కారము కొరకు వేచిఉన్న అప్పీల్లో ఆమె జయము పొందుటలో విఫలమైతే ఆమె తన సొంత ఖర్చులతో తాత్కాలిక షెడ్యూల్నుకూలగొట్టేదననిలిఖిత పూర్వక హామీ నివ్వాలని ఆదేశించిరి.

వాస్తవములను జాగ్రత్తగా విశ్లేషించి, మరియు ట్రయల్ కోర్టు వారిచ్చిన కారణములు పరిశీలించిన తరువాత క్రింది కోర్టు వారిచ్చిన ఉత్తర్వులో, ప్రత్యేకించి అప్పీలు దారు, అప్పీలులో జయము

పొందితే, అప్పీలు దారుని యజమాన్యమును రక్షించుటకు వీలుగా, నాల్గవ ప్రతివాది, నిర్మించిన తాత్కాలిక షెడ్యూలును ఆమె సొంతఖర్చులతో పడగొట్టేదనని లిఖిత పూర్వక హామీని వ్రాసి ఇవ్వాలని, క్రింది కోర్టు నాల్గవ ప్రతివాదిని ఆదేశించినందున ఈ కోర్టు వారు జోక్యము చేసుకొనుటకు ఎలాంటి కారణము కనపడలేదు.

ఫలితంగా, అప్పీల్ కొట్టివేయబడెను.అయిననూ అప్పీలు 2011వ సంతవ్సరములోనిది అగుట వలన క్రింది కోర్టు వారు అప్పీలును వీలైనంత త్వరగా, వీలును బట్టి, ఈ తీర్పు నకలు చేరిన తేది నుండి 3 నెలలలోపు పరిష్కరించాలని క్రింది కోర్టును ఆదేశించడమైనది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేదు..

అప్పీల్ లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి మూసివేయబడును.

*ఎం. సీతారామ* మూర్తి, న్యాయమూర్తి

తేదీ.01-06-
2015